# మనిషి జీవితంలో సంక్షోభాలు సహజమే

**సాయినగర్:** కేంద్ర సాహిత్య అకాడమి వెబ్‌లైన్ లిటరేచర్ సీరిస్ సాహిత్య వేదికగా 'కరోనా నేపథ్యం - తెలుగు సాహిత్య ప్రపంచం' అన్న అంశంపై అంతర్జాలంలో సమావేశం నిర్వహించారు. జూమ్ యాప్ ద్వారా బెంగళూరు సాహిత్య అకాడమీ నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ సభ్యుడు ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, జనరల్ కౌన్సిల్ సభ్యులు వాసిరెడ్డి నవీన్, మాజీ రిజిస్ట్రార్ తిరుపతిరావు, వీక్షణం సంపాదకులు వేణుగోపాల్ పాల్గొని ప్రసంగించారు. కరోనా మనుషుల్లో అపనమ్మకాన్ని, దూరాన్ని పెంచిందన్నారు. మనిషి జీవితంలో సంక్షోభాలు కొత్తవి కావన్నారు. కొత్త వైరస్‌లు ఎన్ని వచ్చినా సాహిత్య సృజనను, సాహిత్య పఠనాన్ని ఆపలేవన్నారు.

MI NOTE 8
QUAD CAMERA

# జీవితం-సాహిత్యంపై కరోనా ప్రభావం



**మాట్లాడుతున్న ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి**

కడప కల్చరల్: ప్రపంచ సాహిత్యం, మానవాళి జీవితంపై కరోనా వైరస్ ప్రభావం విశేషంగా ఉంటుందని కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కేంద్ర సాహిత్య అకాడమి తమ వెబ్‌లైన్ సాహిత్య వరుస కార్యక్రమాల్లో భాగంగా నలుగురు ప్రముఖ రచయితలు, విమర్శకులతో 'కరోనా నేపథ్యం-తెలుగు సాహిత్య ప్రపంచం' అంశంపై వెబ్‌లైన్ సమావేశం నిర్వహించారు. ఎస్పీ మహాలింగేశ్వర్ సమన్వయ కర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య రాచపాలెం మాట్లాడుతూ కరోనా ప్రపంచ యుద్ధాలతో సమానంగా ప్రభావం చూపిందన్నారు. ప్రపంచ సాహితీవేత్తలంతా ప్రస్తుతం స్థానిక సమస్యలను పక్కనపెట్టి కరోనానే ప్రధాన అంశంగా సాహితీ సృజన చేస్తున్నారన్నారు. విశ్వమానవ ప్రగతికి రచయితలు తొలి ప్రాధాన్యం ఇవ్వడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు. కరోనా విలయాన్ని (యువ) రచయితలు భవిష్యత్ తరాలకు అందజేస్తారన్నారు. మనిషి కరోనాను తరిమికొట్టడం ఖాయమని స్పష్టం చేశారు. కరోనా వల్ల మన అమానవీయత, అజ్ఞానం అడ్డుగోడలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుస్తోందన్నారు. సాహితీవేత్తలు వాసిరెడ్డి నవీన్, బి.తిరుపతిరావు, ఎన్.వేణుగోపాల్‌రావు కూడా మాట్లాడారు. అరసం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.ఈశ్వర్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో నైరాశ్యాన్ని పోగొడుతాయని పేర్కొన్నారు.

## అంతర్వేది ఘటనలో దోషులను శిక్షించాలి

**అనంతపురం టౌన్, సెప్టెంబరు 6:** తూర్పుగోదావరి జిల్లా అంతర్వేది లక్ష్మీనర సింహస్వామి మహారథం మంటల్లో కాలిన ఘటనలో దోషులను శిక్షించాలని పురోహిత బ్రాహ్మణ సమాఖ్య డిమాండ్ చేసింది. ఈమేరకు జిల్లా ప్రచార కార్యదర్శి బాలాజీశర్మ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈరథాన్ని అరవై ఏళ్లుగా స్వామి వారి కల్యాణోత్సవానికి ఉపయోగించారన్నారు. ఇది దగ్ధం కావడంతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు.

## సమాజ వాస్తవికతకు ప్రతిబింబం సాహిత్యం

**అనంతపురం టౌన్, సెప్టెంబరు 6:** సమాజంలోని వాస్తవికతను ప్రతిబింబింపజేయడమే సాహిత్యమని కేంద్ర సాహిత్య అకాడమీ సాధారణ మండలి సభ్యుడు ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బెంగళూరు సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఆన్‌లైన్ ద్వారా సాహితీ సమావేశం నిర్వహించారు. వాసిరెడ్డి నవీన్, ద్రవిడియన్ యూనివర్సిటీ విశ్రాంత రిజిస్ట్రార్ తిరుపతిరావు, ఎన్ వేణుగోపాల్ ముఖ్యవక్తలుగా ప్రసంగించారు. ఏ కాలపు సాహిత్యం అప్పటి స్థితిగతులను ప్రతిబింబిస్తుందనడానికి ప్రస్తుత పరిస్థితే నిదర్శనమన్నారు. భవిష్యత్‌లో రచయితలు ఏమిరాసినా అందులో కరోనా గురించి ఉంటుందన్నారు.

సాయి, సద్దాం, శివ, లడ్డు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు సకాలంలో ఇవ్వాలి

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 6: మండల పరిషత్ మేనేజ్‌మెంట్‌లో పనిచేస్తున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు వేతనాలు సకాలంలో ఇవ్వాలని ఎస్టీయూ నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు నాయకులు మాట్లాడారు.

## యుద్ధాల్ని తలపిస్తున్న కరోనా : రాచపాళెం



వెబినార్‌లో మాట్లాడుతున్న ఆచార్య రాచపాళెం

కడప(కల్చరల్), సెప్టెంబరు 6: ప్రపంచ యుద్ధాల్ని అక్టోబర్ విప్లవాన్ని మరిపిస్తూ కరోనా వైరస్ ప్రపంచాన్ని చుట్టుముట్టిందని అరసం రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాహిత్య అకాడమీ నిర్వహించిన వెబినార్‌లో వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కవులు, రచయితలు ప్రాదేశిక సమస్యలకు అతీతంగా కరోనా విలయం గురించి రాస్తున్నారన్నారు. విశ్వ మానవ ప్రగతికి రచయితలు మొదటి ప్రాధాన్యం ఇవ్వడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు. కార్యక్రమానికి సాహిత్య అకాడమీ కన్వీనర్ ఎస్వీ మహాలింగం సమన్వయకర్తగా, వాసిరెడ్డి నవీన్, బి.తిరుపతిరావు, ఎన్ వేణుగోపాల్ వక్తలుగా పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలోని నైరాశ్యాన్ని పోగొడతాయని అరసం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. ఈశ్వరరెడ్డి పేర్కొన్నారు.

# సాహిత్యంపై కరోనా తీవ్ర ప్రభావం

అనంతపురం కల్చరల్: కరోనా మహమ్మారి సమకాలీన సాహిత్యంపై తీవ్రమైన ప్రభావం చూపిందని ప్రముఖ సాహితీ విమర్శకులు రాచపాలెం చంద్రశేఖరరెడ్డి అన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ వెబ్‌లైన్ సిరీస్ వేదికగా ఆదివారం 'కరోనా నేపథ్యం – తెలుగు సాహిత్య ప్రపంచం' అన్న అంశంపై విస్తృత స్థాయి చర్చ జరిగింది. రాచపాలెంతో పాటు కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కేంద్ర సభ్యులు వాసిరెడ్డి నవీన్, ద్రవిడ యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ తిరుపతిరావు, సీనియర్ సంపాదకులు వేణుగోపాల్ తదితరులు ఆత్మీయ అతిథులుగా మాట్లాడారు. కరోనా పరిస్థితులు మానవ సంబంధాలను చిన్నాభిన్నం చేశాయన్నారు. సభలు, సమావేశాలకు అందరూ దూరమైపోయారని, భవిష్యత్తులో మారే అవకాశం వస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని రంగాలపై కరోనా ఎంతో ప్రభావం చూపినా సాహితీవేత్తల సృజనను అడ్డుకోలేదన్నారు. సరికొత్త ఆలోచనలతో రచనలు సమాజం ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు. యువ సాహితీవేత్తలు దీనిని ఒక చాలెంజ్‌గా తీసుకుని సమాజానికి దిశాదర్శనం చేయాలని రచయితలు పిలుపునిచ్చారు.

# ప్రపంచ యుద్ధాల్ని మరిపించిన కరోనా

## ||| సాహిత్య అకాడమి వెబినార్‌లో రాచపాళెం |||



వెబినార్‌లో పాల్గొన్న కవులు, రచయితలు

**కడప ఎడ్యుకేషన్ , సెప్టెంబర్ 6 (ప్రభ న్యూస్) :** రెండవ ప్రపంచ యుద్ధాల్నీ, ఆకలి ముప్పుని, అక్టోబర్ విప్లవాన్ని మరపిస్తూ కరోనా వైరస్ ప్రపంచాన్ని చుట్టుముట్టిందని అరసం రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం అకాడమి నిర్వహించిన వెబినార్ లో ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కవులు, రచయితలు ప్రాదేశిక సమస్యలకు అతీతంగా కరోనా సృష్టిస్తున్న విలయం గురించి రాస్తున్నారని విశ్వమానవ ప్రగతికి రచయితలు మొదటి ప్రాధాన్యం ఇవ్వడం ఆహ్వానించ దగ్గ విషయ ంని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సాహిత్య అకాడమి కన్వీనర్ ఎస్.పి. మహాలింగం సమన్వయ కర్తగా వ్యవహరించా వాసిరెడ్డి నవీన్, తిరుపతిరావు, వేణుగోపాల్ వక్తలుగా పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలోని నైరాశ్యాన్ని పోగొడతాయని అరసం కడప జిల్లా అధ్యక్షులు కవి, విమర్శకులు డా.ఎస్.ఈశ్వర్ రెడ్డి అన్నారు.

## సాహిత్యం మనుషులను దగ్గర చేస్తుంది

విశాలాక్షి - కడప కల్చరల్ : కేంద్ర సాహిత్య అకాడమీ వెబ్ లైన్ లిటరేచర్ సిరీస్ సాహిత్య వేదికగా కరోనా నేపథ్యం తెలుగు సాహిత్య ప్రపంచం అనే అంశంపై ఆదివారం లైవ్ యాప్ ద్వారా సమావేశాన్ని ఎస్పీ మహాలింగేశ్వర్ రీజనల్ సెక్రటరీ సాహిత్య అకాడమీ బెంగళూరు నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ సభ్యులు, ప్రముఖ సాహితీ విమర్శకులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర రెడ్డి,కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ సభ్యులు వాసిరెడ్డి నవీన్, ద్రావిడ యూనివర్సిటీ కుప్పం మాజీ రిజిస్ట్రార్ టి. తిరుపతి రావు, వీక్షణం సంపాదకులు, విమర్శకులు ఎన్ వేణుగోపాల్ పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి ప్రసంగిస్తూ ఏ కాలపు సాహిత్యం ఆ కాలపు సాహిత్యాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పడానికి ప్రస్తుత స్థితి నిదర్శనం. భవిష్యత్తు లో రచయితలు ఏమి రాసినా అందులో కరోనా గురించి ఉంటుందని చెప్పవచ్చు, కరోనా వైరస్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమందిని పీల్చి పిప్పిచేస్తోంది. కరోనా మనుషుల మధ్య అనుబంధాన్ని,దూరాన్ని బాగా పెంచింది.భవిష్యత్తు సాహిత్యం ప్రజలు అనుభవించినదాన్ని చిత్రిస్తుందని చెప్పారు. వాసిరెడ్డి నవీన్ ప్రసంగిస్తూ రచయితల కథా వస్తువుల్లో కరోనా ఉంటుందని రచయితలు నిరాశ వాదులు కాదు, భవిష్యత్తులో అద్భుత ప్రపంచాన్ని చూస్తామని ఆశావాదం వ్యక్తం చేశారు. తిరుపతి రావు ప్రసంగిస్తూ మనిషి జీవితంలో సంక్షోభాలు కొత్తవి కావు అవి సాహిత్యానికి చాలా కొత్త కాదు మనిషి నిలబడాలు సాహిత్యాన్ని సృష్టిస్తారని చెప్పారు. వేణుగోపాల్ ప్రసంగిస్తూ కరోనా ఎన్నో అవకాశాలను కొల్లగొట్టింది కానీ సాహిత్య సృజనను సాహిత్య పఠనాన్ని ఆపలేక పోయింది. కరోనా మానవ ఆలోచనలకు కొత్త చూపునిచ్చింది అని రానున్న సాహిత్యంలో చాలా ఎంతో మార్పు,కొత్త సాంకేతికత,కొత్త రీతులు ఆవిష్కరిస్తాయని చెప్పారు.



# ప్రపంచ యుద్ధ విలయంలా కరోనా

**కడప సాంస్కృతికం, న్యూస్‌టుడే:** కొవిడ్-19 ప్రపంచ యుద్ధ విలయంలా మానవవాళిని భయభ్రాంతులకు గురి చేసిందని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, అరసం రాష్ట్ర అధ్యక్షుడు ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాహిత్య అకాడమీ నిర్వహించిన వెబినార్‌లో ఆయన ప్రసంగించారు. కవులు ప్రపంచ వ్యాప్తంగా ప్రాదేశిక సమస్యలకు అతీతంగా కరోనా విలయాన్ని ఇతివృత్తాలుగా తమ కలాలను కదలిస్తున్నారన్నారు. కార్యక్రమానికి సాహిత్య అకాడమీ కన్వీనర్ ఎస్‌పీ మహాలింగం సమన్వయకర్తగా వ్యవహరించారు. వాసిరెడ్డి నవీన్, బి.తిరుపతిరావు, ఎన్.వేణుగోపాల్, వక్తలుగా పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో నైరాశ్యాన్ని తొలగిస్తాయని అరసం జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి అన్నారు.

# జీవితం–సాహిత్యంపై కరోనా ప్రభావం

**కడప కల్చరల్:** ప్రపంచ సాహిత్యం, మానవాళి జీవితంపై కరోనా వైరస్ ప్రభావం విశేషంగా ఉంటుందని కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కేంద్ర సాహిత్య అకాడమి తమ వెబ్‌లైన్ సాహిత్య వరుస కార్యక్రమాల్లో భాగంగా నలుగురు ప్రముఖ రచయితలు, విమర్శకులతో 'కరోనా నేపథ్యం–తెలుగు సాహిత్య ప్రపంచం' అంశంపై వెబ్‌లైన్ సమావేశం నిర్వహించారు. ఎస్పీ మహాలింగేశ్వర్ సమన్వయ కర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య రాచపాలెం మాట్లాడుతూ కరోనా ప్రపంచ యుద్ధాలతో సమానంగా ప్రభావం చూపిందన్నారు. ప్రపంచ సాహితీవేత్తలంతా ప్రస్తుతం స్థానిక సమస్యలను పక్కనపెట్టి కరోనానే ప్రధాన అంశంగా సాహితీ సృజన చేస్తున్నారన్నారు. విశ్వమానవ ప్రగతికి రచయితలు తొలి ప్రాధాన్యం ఇవ్వడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు. కరోనా విలయాన్ని (యువ) రచయితలు భవిష్యత్ తరాలకు అందజేస్తారన్నారు. మనిషి కరోనాను తరిమికొట్టడం ఖాయమని స్పష్టం చేశారు. కరోనా వల్ల మన అమానవీయత, అజ్ఞానం అడ్డుగోడలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుస్తోందన్నారు. సాహితీవేత్తలు వాసిరెడ్డి నవీన్, బి.తిరుపతిరావు, ఎన్.వేణుగోపాల్‌రావు కూడా మాట్లాడారు. అరసం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.ఈశ్వర్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో నైరాశ్యాన్ని పోగొడుతాయని పేర్కొన్నారు.



**మాట్లాడుతున్న ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి**

# ప్రపంచ యుద్ధాల్ని మరిపించిన కరోనా

## సాహిత్య అకాడమీ వెబినార్‌లో రాచపాళెం

**ప్రజాశక్తి - కడపఅర్బన్**

రెండు ప్రపంచ యుద్ధాల్ని, అక్టోబర్ విప్లవాన్ని మరపిస్తూ కరోనా వైరస్ ప్రపంచాల్ని చుట్టుముట్టిందని అరసం రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాహిత్య అకాడమీ నిర్వహించిన వెబినార్లో మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కవులు, రచయితలు ప్రాదేశిక సమస్యలకు అతీతంగా కరోనా సృష్టిస్తున్న విలయం గురించి రాస్తున్నారని తెలిపారు. విశ్వమానవ ప్రగతికి రచయితలు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం ఆహ్వానించదగ్గ విషయమని పేర్కొన్నారు. కార్యక్రమానికి సాహిత్య అకాడమీ కన్వీనర్ ఎస్.పి.మహాలింగం సమన్వయకర్తగా వ్యవహించారు. వాసిరెడ్డి నవీన్, తిరుపతిరావు, వేణుగోపాల్ వక్తలుగా పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలోని నైరాశ్యాన్ని పోగొడతాయని అరసం జిల్లా అధ్యక్షులు కవి, విమర్శకులు డాక్టర్ ఎస్.ఈశ్వరరెడ్డి అన్నారు.



వెబినార్‌లో మాట్లాడుతున్న రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి